# శ్రేష్ఠ అదృష్టం యొక్క చిత్రం......14-4-77

**మీ అదృష్టం యొక్క చిత్రం ద్వారా అదృష్టాన్ని తయారు చేసేటువంటి, ప్రతి పరిస్థితి యొక్క పరీక్షలో ఎవరెడీగా ఉండేటువంటి, సదా మహావీర్ పిల్లలతో బాబా మాట్లాడుతున్నారు -**

ఈరోజు బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క అదృష్టం యొక్క చిత్రాన్ని చూస్తున్నారు. ప్రతి ఒక్కరు శక్తిననుసరించి తమ చిత్రాన్ని తయారుచేసుకున్నారు. చిత్రంలో ఆత్మీయత యొక్క విశేషత ఉండాలి. ఆత్మీయతతో నిండిన చిత్రం ప్రతి ఆత్మకు ఆత్మిక తండ్రి యొక్క మార్గాన్ని చెప్తుంది. ఎలా అయితే లౌకికంలో చాలా సుందరంగా తయారైన చిత్రం దీనిని తయారు చేసినవారు ఎవరు? అని రచయిత యొక్క స్మృతి ఇప్పిస్తుంది. అలాగే ఆత్మిక చిత్రం అంటే శ్రేష్ట అదృష్టం కలిగిన వారి చిత్రం తయారుచేసే బాబా వైపు స్వతహాగా ఆకర్షితం చేస్తుంది. మీ భాగ్యం భాగ్యం తయారుచేసే భగవంతుడిని స్వతహాగా స్మృతి ఇప్పిస్తుంది.ఇటువంటి శ్రేష్ట అదృష్టం యొక్క చిత్రాన్ని తయారు చేసుకున్నారా? ఆత్మిక అదృష్టం అంటే నడుస్తూ, తిరుగుతూ లైట్‌హౌస్‌గా అవ్వాలి. లైట్‌హౌస్ యొక్క కర్తవ్యం - ప్రతి ఒక్కరికి సరైన మార్గం చూపించటం. నడుస్తూ, తిరుగుతూ లైట్‌హౌస్ ఏమి అద్భుతం చేస్తుంది? ఇలా తయారయ్యారా లేక ఇప్పటి వరకు తయారయ్యే ప్లాన్ తయారు చేసుకుంటున్నారా?

ఈసారి బాప్‌దాదా ఫలితం తీసుకునేటందుకు వచ్చారు. ఎప్పుడైతే పేపర్ అంటే పరీక్షా సమయం వస్తుందో ఆ సమయంలో చదువుకోవడానికి ఉండదు కానీ చదువుకున్న దానికి పరీక్ష ఉంటుంది. బాప్‌దాదా కూడా సంకల్పం ద్వారా, వాణీ ద్వారా, కర్మ ద్వారా చాలా చదివించారు. ఇప్పుడు దాని ఫలితం చూస్తారు. ప్రతి ఒక్కరు తమ ఫలితంతో సంతుష్టంగా ఉన్నారా? సమయానుసారం మరియు బాబా యొక్క చదువుననుసరించి విశ్వం ముందు స్వయాన్ని ప్రత్యక్ష ఉదాహరణగా చేసుకున్నానా అని పరిశీలించుకున్నారా? ఏ విషయాన్నైనా స్పష్టం చేసేటందుకు అనేక రకాలైన ఉదాహరణలు ఇస్తారు. కానీ అన్ని ఉదాహరణలకంటే శ్రేష్ట ఉదాహరణ - ప్రత్యక్ష ఉదాహరణయే. ఇలా తయారయ్యారా? ఎవరు చూసినా వీరిని చదివించేవారు, తయారు చేసేవారు సర్వశక్తివంతుడైన బాబా అని అనుభవం చేసుకోవాలి. ప్రత్యక్ష ఉదాహరణయే బాబాని ప్రత్యక్షం చేసే సహజమైన మరియు శ్రేష్ట సాధనం. ఈ సాధనను సొంతం చేసుకున్నారా? ప్రత్యక్షతా సంవత్సరం అయితే జరుపుకున్నారు కానీ స్వయాన్ని ప్రత్యక్ష ఉదాహరణగా తయారుచేసుకున్నారా? సహజమా లేక కష్టమా? ఎందుకంటే ప్రత్యక్ష ఉదాహరణ అంటే ఎవరు, ఎవరి వారమో ఆ స్మృతిలో ఉండటం. ఇది కష్టమనిపిస్తుందా? స్వయాన్ని జ్ఞాపకం చేసుకోవటం ఎవరికైనా కష్టంగా అనిపిస్తుందా? తాత్కాలిక పాత్ర అభినయించేటప్పుడు తాత్కాలిక సమయంలో స్మృతిలో ఉండటం కష్టంగా అనిపిస్తుంది. ఎవరైనా స్త్రీ రూపం నుండి మగవారిగా అయ్యి పాత్ర అభినయిస్తున్నప్పుడు అప్పుడప్పుడు ఆ స్త్రీ రూపం యొక్క స్మృతి వస్తూ ఉంటుంది. నిజ స్వరూపాన్ని ఎప్పుడు మర్చిపోలేరు. అలాగే మీరు ఎవరు, ఎవరి వారు మరియు ఎక్కడి వారు ఆ అనాది నిజ స్వరూపం, అనాది బాబా, అనాది స్థానం తాత్కాలికమైనది కాదు. అనాది స్మృతి సహజంగా ఉంటుందా లేక కష్టంగా అనిపిస్తుందా? ప్రత్యక్ష ఉదాహరణ అంటే అనాది స్వరూపంలో స్థితులవ్వటం. అయినప్పటికీ మర్చిపోతున్నారా? వాస్తవానికి మర్చిపోవటం కష్టంగా అనిపించాలి ఎందుకంటే మర్చిపోయి ఏ స్వరూపాన్ని స్మృతిలోకి తెచ్చుకుంటున్నారో అది అనాది కాదు, మధ్య సమయానిది. మధ్యకాలం

Created by Universal Document Converter

అంటే ద్వాపర సమయం. మధ్యకాలం యొక్క స్వరూపం కష్టంగా స్మృతి వస్తుంది ఇది యదార్థం కాదు కానీ అయదార్థం.

బాప్‌దాదా పాతవారి నుండి ఫలితం తీసుకునేటందుకు వచ్చారు. ఎవరైతే విశేషంగా నిందల ద్వారా ఆహ్వానించారో పాతవారిని ఆహ్వానించటం అంటే ఫలితం ఇచ్చేటందుకు తయారుగా ఉండాలి. ఎందుకంటే బాప్‌దాదా మొదటే చెప్పారు. ఎలా అయితే క్రొత్తవారికి బాబా రావటం అంటే స్వయం జీవిస్తూ మరణించే ధైర్యం పెట్టుకోవటం ఎందుకంటే బాబా రావటం అంటే తిరిగి ఇంటికి తీసుకువెళ్ళటం లేదా పాత ప్రపంచాన్ని పరివర్తన చేయటం. అలాగే బాబా మిమ్మల్ని పిలవటం అంటే ఫలితం ఇచ్చేటందుకు తయారుగా ఉండాలి. కనుక పరీక్షకు తయారుగా ఉన్నారా? విశ్వ పరివర్తన యొక్క అలజడి చూస్తూ అచంచలంగా ఉన్నారా? స్వయాన్ని అలజడి చేసేటందుకు నిమిత్తంగా భావిస్తున్నారా లేక ఇప్పటి వరకు స్వయం అలజడిలోనే ఉన్నారా? బాప్‌దాదాని కదిలించే పేపర్ ఇవ్వమంటారా? అచంచలంగా ఉంటారా లేక అలజడి అవుతారా? రెడీగా ఉన్నారా లేక ఎవరెడీగా ఉన్నారా? ఫలితం ఏమిటి? స్వయం సంస్కారాల పరిక్ష, స్వయం వ్యర్థసంకల్పాల యొక్క పరిక్ష లేదా ఏదోక శక్తి యొక్క లోపం కారణంగా పరిక్ష, సర్వులతో సంస్కారాలను కలుపుకునే పరిక్ష, ఇప్పటి వరకు ఈ చిన్న, చిన్న హద్దు యొక్క పరిక్షలలో అలజడిలోకి వస్తున్నారా లేక అచంచలంగా ఉంటున్నారా? బేహద్ పరిక్ష అంటే అనాది తత్వాల ద్వారా పరిక్ష, బేహద్ విశ్వం యొక్క అలజడి ద్వారా పరిక్ష, బేహద్ వాతావరణం ద్వారా పరిక్ష, బేహద్ సృష్టి యొక్క తమోప్రధాన అశుద్ధ తరంగాలు, వాయుమండలం ద్వారా పరిక్ష. ఇలా బేహద్ పరిక్షకు ముందు స్వయం ద్వారా స్వయానికి పరిక్ష, చిన్న బ్రాహ్మణ ప్రపంచం ద్వారా లేదా బ్రాహ్మణుల సంస్కారాల ద్వారా వచ్చే పరిక్ష దాటాలి. ఇది కచ్చా పరిక్షయా లేక పక్కా పరిక్షయా? ఎలా అయితే 6 నెలలకు, 12 నెలలకు పక్కా పరిక్ష ఉంటుంది కదా! హద్దు పరిక్షలో పాస్ అయిపోయారా? ఇప్పుడు బేహద్ పరిక్ష ప్రారంభించమంటారా? ఏ సబ్జక్టులో అయినా పాస్ మార్కులు తీసుకునే యోగ్యంగా అయ్యానా లేక గౌరవయుక్తంగా పాస్ అయ్యేలా అయ్యానా? అని స్వయాన్ని పరిశీలించుకోండి. ఏమి చేయాలో అర్థమైందా? చాలా భయపడుతున్నారు మరియు దేనితో భయపడుతున్నారు? చిన్న,చిన్న మాయ యొక్క నీటి బుడగలకు భయపడుతున్నారు. అవి ఇప్పుడిప్పుడే ఉంటాయి, మరలా ఇప్పుడిప్పుడే ఉండవు. చిన్న పిల్లలు కూడా నీటి బుడగలకు భయపడరు, ఆడుకుంటారు కానీ భయపడరు. మాస్టర్ సర్వశక్తివంతులు నీటి బుడగలతో ఆడుకునేవారు కానీ భయపడేవారు కాదు. మంచిది, తర్వాత మరలా చెప్తూ ఉంటాను.

**ఇలా నడుస్తూ, తిరుగుతూ లైట్‌హౌస్‌గా ఉండేవారికి, స్వయం అదృష్టం యొక్క చిత్రం ద్వారా అదృష్టాన్ని తయారుచేసే బాబాని ప్రతి సమయం ప్రత్యక్షం చేసేవారికి, ప్రతి పరిస్థితి యొక్క పరిక్షలలో ఎవరెడీగా ఉండేవారికి, సదా ప్రత్యక్ష ఉదాహరణగా అయ్యి ఇతరులకు ప్రేరణ ఇచ్చేవారికి, ఇలా సదా మహావీర్ పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter